


# తెల్లకాక

పుల్లా భాస్కరరాజు

లోకంమీాన సాన యిసి్త్రమైన మనుసులుంటరు. ఆ యిసి్త్రమైన మనుసులకు సాన సాన యిసి్త్రమైన కోర్కెలుంటయి. అసలే మనుసులంటె దేవురికి సాన ఈర్సాయె! వాన దుట్టుముంటె బంగారముమీాన కూసుండబెడ్తడు. అన్కే కోపం గనుక అట్ల మబ్బెల్లపుంపుతడు.

* * *

అకాసంమీాన సూర్యుడు శిన్నంగ శిన్నంగ పొకుతాండు. ఎండ శాన ఏడిగా సంపుతాంది. అడగాలి రయ్‌మంట ఈత్తాంది.

సెర్వుకట్టావల సెంద్రిగాడు, పోశిగాడు, పుల్ల రామక్కకొడుకు మైసడు, గొడ్ల గాత్తాండ్లు. ఒడ్రెమీాన ఆవసెట్టుకింద ముగ్గులు కూసున్నలు. ఒడ్రెనుక గడ్డమీాన గొడ్లు మేత్తానయ్.

"ఓరి......సెంద్రిగా...... ! నీ పెళ్ళాన్ని డక్కలోడు ఎత్తుకపోను. గొడ్లు సేళ్ల బడతానయ్‌రో...... బగ్గదిని సెట్టుకింద బన్నావ్." అంట సెర్వుకట్టమీాన ఐలోని దొర పెద్దంగ అరిశిండు.

కునుకుమీానడున్న సెంద్రిగాడు, ఐలోని దొర మాటలు ఇంటనే శిమకరిశినోన్లా కళ్లి ప్పిండు. ముంగట పోశిగాడు, మైసడు, విటో సూన్నంలోకి సూత్తాండ్లు. సెంద్రిగాడు ఒక్క ఛనం సుట్టూ సూశిండు. అంతల్నే శిన్న రామసెంద్రుగాడి కొడుకు సాంబిగాడు పొలంకాడ్కి వానయ్యకు సద్ది పట్కపోతాండు. అన్నిసూత్తనే సెట్టుకింద ఉన్న సెంద్రుగాన్కి పాణమచ్చింది.

"వోరి......సాంబిగా.... ! మన దొరోరి శేళ్ల గొడ్లు బడ్డయట. కసమ్రేశిపోరో" అంట సెప్పిండు.

"మనిషిది" అంట ఎళ్లిండు సాంబిగాడు.

వక్కమీాన్కి ఏసుకున్న కండ్వనుదులిపి, ఎన్నుమీాన కప్పిండు. వక్కకు వోశాతు మీాన కూలిండు. బొడ్లెదోపుకున్న సుట్టను, మెల్లంగ ఈవలికి లాగిండు. సుట్టారా సూత్తే నుప్పురవ్వ ఏడాలేదు. మెల్లంగా దొరేరి కంచెకాడ్కి నడిశిండు. సుట్ట అంట పెట్టుకొని ఒడ్రెమీానికి అచ్చిండు. పోశిగాన్ని, మైసన్ని, సూత్తనే "ఇవారకు సద్ది రాలేదేమిరా" అంట అడిగిండు.

"మరనేమిరా," అంటు పోసిగాడు సుతే శిండు.

"మా...... అవ్వ, ఇంటితానలేదేమొ" సెంద్రిగాడు పల్కిండు.

"అదిగాదురా ఇయ్యాల మీాబావచ్చిండు," అంట మైసడు పొత్తేసిండు.

సెంద్రిగాడికళ్లు సాన ఇసి్త్రంగా..... సూసాయి. ఏ బావరా అంట అడిగిండు.

"అదే......! మీా కొమురుమ ఇచ్చిండ్లు మా......డూ......?"

"ఓహో......మానడిపి బా.....వా....!"

"ఆ......ఆ...... ! మీా దుర్గయ్య బావే వచ్చిండట."

"ఇంకా గాడే పోలేదాయె. మాబావ ఏసంగ అచ్చిండురా......?"

"ఈ గాడికి గాదురా యేగిలిబారంగ వత్తడు సూడు.....? సాసెందరగాడానికి."

"అందుగావచ్చు సద్ది ఇవారకు రాలేదు," అంట పోశిగాడు సుతేసిండు. "మా బావత్తెంది రా......? వో భంగిన కడుపుల మంట మండుతాంటే ఇవారకు జాడలేదు" మెల్లంగ వలిగిండు సెంద్రుగాడు.

"అదిగాదురా. రాక రాక అచ్చె. అదిగాక మేనోడాయె. ఓ కోడిపిల్లను కోశి ముంతెడంత కళ్లుబొట్టు పోత్తె, మీా బావ కుతిదీరె. గట్ల మనసా్త్రం."

"అగో......? మీా రాజిగాడు అత్తాండు. సద్ది వత్తాందిగదా" అంటమైసడు సెప్పిండు.

రాజిగాడు అత్తనే సద్దిముల్లె పట్టుకొని బాయికాడికి ఉరికిండు సెంద్రుగాడు. అంతల్నే పోశిగాన్కి, మైసనికిసదచ్చింది. ముగ్గురు బువ్వ తిని ఒడ్రెమీానికి శేరుకున్నరు. రాజిగాడు పోయేతప్పుడు సెంద్రుగాన్ని వో బీడి ముక్క అడుక్కొని "వో ..... సెంద్రన్న దుర్గయ్య బా వచ్చిండు గాదె" అంట సంబ్రముతో సెప్పిండు రాజిగాడు.

"మా గెరుకె, గాని నువ్వు పోత, పోత తొవ్వన ఆవులను మ్రేశిపో అట్లనే. గామోరితాన సెయ్యది మేత్తాంది. దాన ఇట్లు తోలిపో."

లొద్దుగాల సెంద్రుగాడు పొలంకాడ

కోశిన గడ్డిమోపు నెత్తిమీన పెట్టుకొని కుడ్డెకాడ్కి నడిశిండు రాజిగాడు.

కప కడుపుల సల్లబడంగనే పాణం ఆయిమన్నదే. సెంద్రన్న—అంట మైసడు నోటంట సెప్పిండు.

"మాటగానీ......బొగ్గు లేంది గాడినడ్తది ర? మరిగిదిగట్టనే, బువ్వతింటేనే పాణంలా వల్లగ."

"అదెపాయిగానీ....ఇయ్యాల కొత్త శీలు మచ్చిందట, మాత్తామారా. కొట్లాట బాగుం దటనే....!" మెల్లంగ ఇడిశిండు పోశిగాడు.

"నిజంగానే, మాత్తామానే....? నేను ఇవారకు శీలుమ మాల్లే." వుతేసిండు మైసడు.

"సూత్తాంగానీ,కాలబడి మనూళ్లలేదాయె శీలుమ. గంతదూరం వడువాల్నాయె."

"ఏహే......ఏ...... ! పోదామె మంచి గుంటది. ఆడతీరుతీర్ల మోటార్లు, రిచ్చి కాలు, సైకోళ్లు."

"మరికొత్తలు కావదో......?" సెంద్రు గాని వశ్న.

"హా పిపి......" అరంజే పి కద్దులే, మీాయి గూడ నేను పెట్టుకుంట" అంట సెప్పిండు పోశిగాడు.

# తెల్లకోక

"నాతాన రెండు అర్ధబండి లున్నయ్," పిన్నంగ సెప్పిండు మైసడు.

అయిందాన్కి నడ్తాంతీ పొద్దూకినంక.

శాయింత్రి ఐంది. వూరబిష్కలు కిన, కిన మంట ఉర్కుతానయ్. సెంద్రుగాడు, పోశి గాడు, మైసడు గొడ్లను వూళ్లకు తోల్క పోయిండ్లు.

పిన్నంగ ఇంట్లకు జొరిండు సెంద్రు గాడు. ఎసట్ల గర్కపోత్తాంది సెంద్రుగాని అవ్వ. "అయ్యేటు బోయిండే...? ఇయ్యాల పొలంకాడికన్న రాకపాయె" అంట అడిగిండు సెంద్రుగాడు.

"ఏగిలి బారంగ బండికి దుర్గయ్య బా వచ్చిండుగాదురా......?

"ఏడి మరి యాడ కనబడకపోయెను?"

"అయ్యున్ను, బావ గూడి తాళ్లళ్లలకు బోయింద్రు. బరదాల్నంక అత్తరు."

"అదెపాయిగానీ.....! బుక్కెడంత గర్క బడేయ్. పెరుగుతోని, ఇంతంత సల్లబడ్త" అంటు సెంద్రుగాడు బాయికాడ్కిపోయి, కావాలు, జవతాపాలు సేపిండు.

మలంక మంచంమీాన కూలబడి సావ లోకుగా సొంచాయించుకుంటాండు సెంద్రు గాడు. "లచ్మితోటి సెప్పుదునా....? అద్దా?" అనుకుంటాండు అంతరెల్లనే దిగ్గునలేశి లచ్మి ఇంటికి సేరుకున్నడు.

సెంద్రుగాడు ఇంట్లకు ఎల్లేకల్ల లచ్మి పాయిల కట్టె లెగేత్తాంది. బువ్వారబెడు తాందేమొ.....? కుడిబాజుకు దానయ్య నారాయణ మంచంమీాన పన్నెడు. సెంద్రు గాన్ని సూత్తనే, నారాయణ "మంచంమీాన కూసుందువురార" అంట పక్కకు జరిగిండు. లచ్మిని సూత్తనేపోయి మంచం పట్టెమీాన కూసున్నడు సెంద్రుగాడు.

"ఇయ్యాళ పొలంకాడ్కి రాలేదేంరా...?" అంట అడిగిండు నారాయణ.

"అవ్...... ఇయ్యాల ఒర్రెతాన్నే గడ్డి కోసుకుంట ఆన్నేఉన్న. ఆయింకలరాలే."

"ఈ యేడు మీా పొలం బాగానె ఉన్న దిరా, సావపంటెల్తది."

"యాడనే శెర్రంత పురుగుబట్టినట్లు న్నది. మీాది మంచిగినింది." అంటసెప్పిండు సెంద్రుగాడు.

"ఏమో......? కొడుకా నీ మాటసొప్పున నో అయిదారువుట్లు ఎల్లితే ఈ యేడు లచ్మిపెళ్లి సేయాలనుకుంటావ." మెల్లంగ గొణిగిండు నారాయణ.

లచ్మి సెంద్రుగానిముఖాన సూసింది."అవ్ సెయ్యాలె! ఆడపోరగాళ్లను ఎన్నాళ్లని ఇంట్లుంచుకుంటాం. ఇయ్యాలగాకున్నా రేపైనా ఎల్లేదేనాయె. అందులో వడుసు పొల్లాయె." అంట సెప్పిండు సెంద్రుగాడు.

అంతలే లచ్మి బువ్వకుండ దింపి పోయి బైట నిల్సుంది. నారాయణతో ఆమాట, ఈ మాట మాట్లాడి మెల్లంగ ఈవలికి జారుకున్నడు సెంద్రుగాడు.

ఈవళ తీగెల పందిరికింద నిల్సున్నది లచ్మి. సెంద్రుగాడు మాత్తనే లచ్చి దగ్గ రకు సేరుకున్నడు.

"ఏమే, ఇయ్యాళ ఒర్రెతాన కల్తనని కలు లేదు......?" సెంద్రుగాడు అడిగిండు.

"ఇయ్యాళ మా అవ్వతోటి దొరోరి పొలా నికి కలుపుదీయపోయిన" సెప్పింది. అంత రెల్లెయే లచ్చి తల్లివచ్చింది. సొప్పగూళ్ల తావ ఉంటనని సెప్పిండు సెంద్రుగాడు."

సొప్పగూళ్లతావ గడియలు లెక్కేసు కుంటకూసువ్నడు సెంద్రుగాడు. కొద్ది ఛనాలకు ముంతల నీళ్లు పట్టుకొని ఆడి కొచ్చింది లచ్మి.

"ఏమే, కొత్తెద్దు బెదిరినట్లు బెదురు తానవ్. దగ్గరికి రారాదంట" కపిరిండు సెంద్రుగాడు.



"ఇప్పుడు మా అయ్య ఏ మన్నరో ఎరుక లేదా .....? నీకు."

"ఏమన్నడే....?" అంట గుడ్లు తిప్పుతూ అడిగిండు.

"అన్నీ నా వోటికేయే సెప్పాలనుందా. ఈ యేడు మా లచ్మిపెళ్లి సేయాలన లేదా......?" జరంత గట్టిగ సెప్పింది.

"ఓహో గదా నీ అలుగుడు." అంట లేసి లచ్మి దగ్గరకుపోయి, నువ్వేం భయం వడకు లచ్మి. ఎన్నడో సెప్పినగాదే. నిన్నే సేసుకుంటానని. కావల్తే ఇప్పుడు గూడా దేవురిమీన ఇమానం, పమానం సెయ్య మంటె సేత్తా." అంట లచ్మి ముఖం మీన్కి నూసిండు.

ఇమానం, పమానం అనంగనే లచ్మికి సాన నమ్మకం, ఇస్సాసం జేరింది. మెల్లంగ నగింది.

లచ్మి సేతులు పట్టు పట్టుకొని దగ్గ ఈడ్సుకున్నడు. "శిగ్గెందుకే, శిగ్గు శిన్న ప్పుడేపాయె." అంట గట్టిగ శాతికి అతు కున్నడు మొసమ్రకుండ. నడుంమీన సెయ్యేశి మీన్ని లాకున్నాడు. మెల్లంగా కండ్లు తెరిశి "లచ్మి ఇయ్యాళ నేను, పోశి గాడు, మైసడు అందరం గూడి శీలుమకు పోతానం. నీకేం గావాలో సెప్పు" అంట అడి గిండు.

"నీకు ఏది ఇట్టమయితే, అదే తే" సెప్పింది లచ్మి.

"నా ఇట్టమేముంది. నీ ఇటంటి కావా ల్నాయె......!"

"అయిదాన్కి......! వో తెల్లకోక వట్కరా."

"ఒక్కటేందే......? అసొంటియి పది గల తెత్త. సానమైన ఇత్తా. తాజుమాలు కట్టిత్తా. దానిమీన నీ బొమ్మను నిల బెట్టిత్త. ఏం......? సెప్పు" అంట గట్టిగ ఒక్కపారి కుతిదీర పెదూలమీన ముద్దెట్టు కున్నడు. లచ్మి ఇంటికెల్లింది. సెంద్రుగాడు లచ్మికేయిస్తూతూ, సూత్తూ నిల్సుండాడు.

* * *

దొరోరి ఇంటితాన కల్తామన్న అయిద వకారం పోశిగాడు, మైసడు, సెంద్రుగాడు సేరుకున్నరు. ఎల్తామారా అంటె ఎల్తా మంటూ నడిశిండ్లు.

మైసిగాన్కి సాన సంతోష్కమైతాంది. వేను శీలుమ సూత్తాననుకుంటూ నడ్తాండు పోశిగాన్కి తీరు, తీర్ల మోటారు బండ్లు, తీరుతీర్ల దుకాండ్లు, సూత్తాననుకుంటూ నడ్తాండు.

సెంద్రుగాడు పిస్సంగా నగిండు. మైసి గాడు నూసి "ఏందిరా నగుతానవ్" అంట అడిగిండు. బగ్గ నగిండు సెంద్రుగాడు. అద్నినూసి ముగ్గురు గొల్లుమంట నగిండ్లు.

"మీరెందుకు నగుతాండ్లు" సెంద్రు గాడి పశ్న. "నువ్వు నగితే మేము .నగినం" అంట సెప్పిండు పోశిగాడు.

"అట్టగాదురా పట్నాన ఆడపోరగాండ్లు సాన సక్కంగుంటరు. వోపారి ఏమైందంటే గిట్టనే నేను మన దొరోరి జీతగాడు కిట్టి గాడు నేను యిద్దరంగూడి శీలుమకు పోనం. బసెక్కేతాన కిట్టిగాడు సుట్ట అంటు పెట్టుకున్నడు. ఆడనే బాజుకు వో పదిగల ఆడోళ్లునిలబడ్డరు. కిట్టిగాడు ఇడిశిన పొగ ఆళ్లకేయిపోతాంది. సదువుకుపోతాండ్లట్టు న్నదీ. అందరితాన కితాబులున్నయ్. కిట్టి గాడు వోమాటన్నర్ా అండ్ల వో పొల్ల కస సక్కంగ, ఎర్రంగ బక్కగా ఉన్నది. అరె సెంద్రిగా పొల్ల సక్కంగున్నదిరా ఆనిగవు కాయోలె అనిండు కిట్టిగాడు. ఆడిమాటిని ఆ పొల్లమన నాగుబామోలె బుస్సుమంట లేసిందిరా. ఆయ్, ఇంకేమున్నది. ఇటు బాజుకో పది మొగపోరగాళ్లు కూసున్నలు. ఈడి మాటలు ఇంటనే ఆపోరగాండ్లు గొల్లు మంట నగిండ్లు. పాపం ఆ పొల్ల ముఖం ఇంత అయింద్రా. గిదే నా కిప్పుడు అది కచ్చింది.

"అన్నా....! కిట్టిగాడు ఇంతకంతకు రాలే దురో" అంట బొమ్మ లెగిరేశిండు పోశిగాడు.

"మరెనేమురో...."అంట మైసడు సుతే సిండు.

తారు రోడ్డుమీన అడుగేత్తనే అందుకున్నడు మైసడు. ఎల్కరిక్టు లైట్లో మొసా సున్నయిగదరో, లైట్లకున్న వారెయ్య రిచ్చికాలుసూరు. గజ్జెల గల్లు మంట ఏగుతానయ్. మన ఎడ్లబండికి ఏగినట్లు."అంట అందు కున్నాడు పోశిగాడు.

కొంచెం ఆడ నిల్చున్నరు ముగ్గులు. మైసడు బగ్గసూత్తాండు. "అరేయ్, వోరి పోశా! ఈ సర్కార్ గోర్మంటుకు తెలివే లేదురా. ఈ వూళ్ల ఇన్నిన్ని సిమిటి సడక్లు ఏసుకున్నలు. మన సడక్లకు ఇవారకు రాక పాయె."

"నీ తెలివి పాడుకాను. మన ఇళ్లకే మొచ్చంలేదంటే సడక్లకుసూరు," అంటనే "వోరి మైసా అగో గా దొరలాగుసూరు కాలుకే బిగుసుకున్నదిరా" అంట సెప్పిండు పోశిగాడు.


"వాని యవ్వా..... కింద కూసుండి లేత్తనే కుట్లూషిపాయె. ఏడికాడికి పట్టు కునే ఉండె. కాలెంత.....? నడుమెంత? శెప్పబట్టే. ఏం సక్కంగున్నర్ా. మనం కోడికోపి బూరుపీకి నిలబెడ్తె ఎట్లనో ఆడు గట్టనే ఉన్నర్ా" అంట అనిండు మైసడు.

"వోరి మైసా అగో సైకిల్మీన ఆడ పొల్ల కూసోసి తొక్కుతాందిరా" అంట సూయిచ్చిండు సెంద్రిగాడు.

మైసడు సూత్తనే నోరు తెర్సిండు. "ఆ....అదే మనూళ్లయితే సైకిల్ సూత్తనే ఆముడరదూరం ఉర్కుతరు."

ఇంక కసముంగలికి నడిశిండ్లు. ఆడ సర్కారు మోటార్లు, నడ్తానయ్. పుట్ట మీని శీమలు పోయినట్లే పోతానయ్ మోటార్లు అనిండు మైసడు.

ఇదంతా సూత్తనే మైసనికి సానయిచి త్రంగా ఉన్నది. అంతా వరలోకంలాగ తోత్తాంది ఆడ్కి. ఆకిరికి సౌరత్త సేరు కున్నరు ముగ్గురు. వోతాన నిల్చుండి అంతా పరీచ్చగా సూత్తాండ్లు ముగ్గులీరులు. పోశి



గాడు పైన సోంచాయించి, సోంచాయించి అడిగిండు. సెంద్రిగాన్ని.

"అరే, సెంద్రిగా గాదుకాండ్ల అదే వడ్తాంది. గిదుకాండ్ల అదే పడ్తాంది. అది అన్ని దిక్కుల పడ్తాదిరా." అడి వశ్ళ శిన్నంగ సోంచాయించుకున్నడు సెంద్రుగాడు.

"ఓ గదారా లేడియ. అది ఏడన్నైన పడ్తదిరా!"

"ఓరక్క అది ముత్తమంతె ఉండె. మునిశెమొకాన పెద్దంగుండె"

"గదేరా అళ్ళ అండ్లనే కూనుంట రట. నాకు మన కిట్టిగాడు సెప్పిండు. మరి గట్లయితే నోపారి మనవూళ్లనూశిన, దొరతాన మేజామీన గినంటిదేఉండె. నే నేము పడమని రెండేసి మన్కల నడిగిన. అది ఎంతకూ పల్కుతలేదు. అకి రికి ముల్లు గ్రతోటి ఒక్కటి పెట్టిన. ఎంతకూ వల్కలె. అంతరెల్లమె దొరచ్చిండ్లు. నేను బైటి కెళ్లిన."

ఓ ఐదు ధనాలకు సెంద్రుగాడు దుకాండ్లకుబోయి తెల్లకోక కొన్నడు. దోశ డన్ని మల్లెపూలు తీసుకున్నడు. ఇవిసూత్తనే పోశిగాడు, మైసడు ఇవి ఎవ్వలికిరా అంట అడిగిండ్లు.


**ఉత్తమశ్రేణి సెక్స్ పుస్తకాలు**

(పెద్దలకు మాత్రము)

సెక్స్ అట్లాస్-(అమెరికన్ ప్రచురణ) 425 చిత్రపటములతో రు.5/-; కోక్ శాస్త్రము 188 చిత్రపటములతో రు.5/-; వివాహజీవితం 145 చిత్రపటములతో రు.5/-125 వడకగది ఫోటోలు రు.6. ఒక్కొక్కటికిపోస్టేజి రు.1-25 అదనం. వి.పి.పి. లేదు. పూర్తిమొత్తం ముందుగాపంపవలెను. సచిత్రట్రాన్సిస్టర్ రేడియో గైడ్-కొద్ది పెట్టుబడితో ట్రాన్సిస్టర్ రేడియో తయారు చేయుపద్ధతి రు. 5/. 350 ఎంబ్రాయిడరి డిజైన్ పుస్తకం రు. 6/—

ILFA BOOK DEPOT (A P.)
P. Beat No 12, Aligarh (U.P.)



**తెల్లవెంట్రుక అుండవు**

పొగడడం మాకు ఇష్టంలేదు. కాని "మా కేష్ రంజన్" ఆయుర్వేదిక్ సెంటెడ్ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదటతెల్లవెంట్రుకలు నల్లవిగామార్చి, అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును, ఈఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపు వృద్ధిపరుచును. లాభంపొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర రు. 10/—.

Bengal Ayurved Bhawan (55)
P. O. Katri Sarai (Gaya)


# తెల్లకోక

"మా ఇంట్లకు," ఎంటనే సెప్పిండు సెంద్రుగాడు.

మళ్ల వొరెత్తలేదు — పోశిగాడు, మైసడు.

మైసడు ఆకాసంమీనికి సూత్తూ, "వోరి పోశా, అగో మీనికేలి ఇమానం పోతాందిరా." "ఏడరా?" అంట పోశిగాడు నిక్కి నిక్కి మీన్కి సూత్తాండు. "అగోరా గాడమూడు మక్కల నడుమకేయిపోతాంది సూరు. ఆ.... ఆ......! పిన్నంగ లైటున్నది మన బుడ్డి దీపమోలె" అనిండు పోశిగాడు.

"అరేయ్ సెంద్రా శిలుమ సూసేది ఆడున్నదిరా?"

"వో ఇంకా పైన దూరం నడువాల్నాయె"

అంత రెల్లమె పర్కారు మోటార్లు, కానిగిరి మోటార్లు, రిచ్చికాలు, సైకోళ్లు, పైన బనయ్. మైసడు సూత్తూ, సూత్తూ "వోరి సెంద్రిగా ఈనప్పుళ్లతోటే పెండ్లీళ్ల సేసుకోవచ్చురా, ఈ సొమ్మాంయిలు, బాండ్లు, ఈటితోటి అక్కెరలేదు." ఈడి మాటలు ఇంటనే సెంద్రుగాడు పిన్నంగ నవ్వుకున్నడు.

"ఇంకా అటు సూత్తాం పారా!" మెల్లంగ అనిండు పోశిగాడు.

"ఎహెపో అనిక్కి సూత్తాంతిరాదు."

సెంద్రుగాడు మైసనికి సూయిత్తూ, "అగోరా మైసిగట్టబోయేదాన్కి రైకసూడు. ఆ ముంగట ఏడికేసిందో, ఎనుక సూర్రో. ఈ పంత ఈవలేసింది. జబ్బలన్ని బైటనే. గాయిందాన్కి యిడిశేత్తాందో" అంట అనిండు మైసడు.

"మన వూళ్లోళ్లే మంచిగుంటరు. మంచిగ మోసేతులదాక, కింద కడుపు అగుపడకుండ మంచిగా గట్టిగా గుంజి బిగేత్తరు. ఈళ్ల సూరు లోపల ఇంకేదో తెల్లది ఏసిండ్లు. రెండేత్తగూడ లోపల్ది ఈవలికి కన్పిత్తనే ఉండె. ఎన్నికతల బడితేందిరా. ఈళ్లకంటె మన పల్లెటూరోళ్లే పావ బలంగుంటరు." పోశిగాడు సుతేశిండు.

"ఈ మాటంయితే నియొద్దేరా!" అంట దాన్ని బలం పర్శిండు మైసడు.

దుకాండ్లు, బజార్లు సూత్తూ సూత్తూ శిలుమటాంక్ కాడికి శేరుకున్నరు. కశేపు రాతులమీన కూసుండి సుట్టలు ఈవలికి లాగిండ్లు. మెల్లంగ అంటేసిండ్లు. ఒక్కొక్కనినోట్లకేయి ఇంజన్లకేయి పొగెల్లినట్లెళ్లతానయ్. తూములకేయి ఎల్లినట్లెళ్లతాంది పొంచుడు. సెంద్రుగాడులేశి "గోడకేశిన బొమ్మలు సూత్తాంపారా" అనిండు. "ఆనిక్కపోదామి అగుగ్గి సుట్టొడువని." అంట అట్లనే కూసున్నలు. అంతరెల్లమె ఆవంగ పోడా మెలెన్ వోడు అత్తాండు. మెల్లంగ అన్నడు సెంద్రుగాడు. "జంబర్ తాగుదా మారా" అని.

"అబో కొత్తలులేవు, జంబరు తాగుతె పిగాక్కులేవాయె." అంట గుండె బాదుకున్నడు పోసిగాడు.

"అదెపాయె. శావనీళ్లు తాగుదాంపార అనిండు" మైసడు. "శావనీళ్లు తాగుతె శిలుమా టిక్కట్లకు పైలవాయె" గట్ల పోశిగాని భయుం.

మొదటాట ఒడిసింది. మంది బాగున్నలు. రెండో ఆటకు టిక్కట్లకొసొకు అంతా నిలబడ్డరు. అకిరిన సెంద్రుగాడు టిక్కట్లుకుపోయిండు. మైసిగాడు, పోశిగాడేమొ వోతాన నిలబడ్డరు. సెంద్రుగాన్కి టిక్కట్లు దొర్కలే. అన్నే నిల్సున్నడు. సానమంది కూసున్నలు శిలుమల, "సర్కార్ రీల్ ఒడిశిందంటరో వోరి సెంద్రుగా అంట పెద్దంగ అరిశిండు మైసడు, కొద్ది ధనాలకు టిక్కట్లు తెచ్చిండు సెంద్రుగాడు. సత్తిమి బత్తిమి అంట ఉరికిండ్లు ముగ్గులు.

ముగ్గులు శిలుమలకూసున్నలు. సర్కార్ రీల్ ఒడిశి ఆట నడ్తాంది సూసినయున్ని అదికత్తె పైన సంతోష్కమైతాంది మైసనికి. ఇగ పోశిగాడు ఆట ఇష్టేట్టి, మీన తిరుగుతున్న పంకాలకేయి సూత్తాండు. ఇండ్లేదో ఇకమతు ఉన్నదనుకుంటాడు ఆడు. ఇగ సెంద్రుగాడు ఇవారకు సూసినోడు జెర్రంత అనుభంగల్లోడు కొద్ది గంత తెలిశినోన్లా కూసున్నడు.

లొండో ఆట ఒడిశింది. ముగ్గురు ఈవలికి అచ్చిండ్లు. మల్లో దమ్ము పొట్టి శేశిండ్లు వోట్ల. ఇగ అందుకున్నలు పందుబాట.

ఏగిలి బారంగనే ముగ్గురు ఎడ్లగొట్టుకొని సెర్వుకట్టకిందికి నడిశిండ్లు. పొలాల గెట్లు పొంటి గొడ్లు మేత్తానయ్. మైసడు గొడ్లను ఆడ ఇడిశి పొలంకాడ్కిపోయిండు. పోశిగాడు దొరోరి పొలానికి నీళ్లుకట్ట బోయిండు. ఇగ ఆకిరికి సెంద్రుగాడు మిగి

గిండు. ఒక్కడే బొందగడ్డమీన కూసుండి ఆలోశన శేత్తాండు. నాత్రి సొప్పగూళ్లతావకు అచ్చిన లచ్మి అదకచ్చింది. ఒక్కసారే కండ్లు మూసుకున్నడు. నా బంగారు లచ్మి, అన్నెల రాణి అయునులమొగ్గ అనుకున్నడు సెంద్రుడు గాడు. లోపల్నె సంతోష్కపడ్డడు. ఒత్తటి మాత్రము ఆడీ మనసులో నాత్రినుండి మెదులుతాంది. "ఎప్పుడు లచ్మి కలువాలె..? ఎప్పుడు తెల్లకోక యియ్యాలె" అంటపాన పొంత కొట్టుకుంటాంది.

అంతల్నె పొలంకాడ్కిపోయిన మైన దచ్చిండు. ఇప్పుడే అత్తరా అంట మైన నితో చెప్పి లచ్మికాడికి నడిశిండు సెంద్రుడు గాడు. మెల్లంగా దొరోరి పొలంకాడ్కి సేరుకున్నడు. ఎదురుంగ పోశిగాడు అగుపడ్డడు. పొలంతాన లచ్మి ఉన్నాదిరా అంట అడిగిండు సెంద్రుగాడు.

"అయ్యో.....! పొలంతాన నాగుంబాము కర్శిందట. పూర్ణ్ణ తేసుకపోయిండ్లు ఇంట్లె" అంట సెప్పిండు పోశిగాడు.

అదిమాటలు ఇంటనే సెంద్రుగాడిపానాలు ఆకాసానికి సేరుకున్నయి. నా లచ్మీ అంట పెద్దంగ అరిశిండు. దిన్న దిన్న పూర్ణ్ణకు ఉరికిండు.

అకిలిమీన అడుగెత్తనే గొల్లుమంట ఏడ్పులు ఇనచ్చినయ్. గుడ్సెలంగ సెంద్రుగాడు అందరినితేసుకుంట పోయిండు లోపలికి. ఒందరు పీన్గమీనబడి మొత్తుకొంటున్నరు. నా లచ్మీ అంట పెద్దంగ అరిశి మీద బడి ఏడ్సిండు. ఒక్కచవనం లచ్మి ముఖం మీదిక్కి సూశిండు. ముశి ముశిగ నగుతూంది లచ్మిముకం. సక్కంగ నిద్దబోయింది. లచ్మి ముఖం చూస్తుంటే సెంద్రుగానికి దుఃఖం ఎగ్గలత్తాంది. ముఖంమీన ముద్దెట్టుకున్నడు.

బాము దిద్దెక్కింది. పీనుగకు తానం జేయించిండ్లు. అంత రెల్లెమె సెంద్రుగాడు ఒక్క చనం మీన ఇంటికిబోయి తెల్లకోక తెచ్చిండు. తెల్లకోకను మాత్తనే అంత గొల్లుమంట మొత్తుకున్నలు. తెల్లకోక కట్టిండ్లు. తలకు మల్లెపూలు, దేవతోలె తెల్లంగ ఉన్నది. సెంద్రుగాని దుఃఖము అగుతలేదు. బోరున యేడ్సి శవంమీనబడి పెదూలమీన ముద్దెట్టుకున్నడు.

"ఒర్రెగడ్డమీన సమాధి శేయించిండ్లు. సెంద్రుగాడు ఒర్రెగడ్డతాన సమాధిమీన పండుకున్నడు. దుఃఖము అగోలె. పొర్లుకత్తాంది. సెంద్రుగాన్కి ఒత్తటిమాత్రం ఆది కచ్చింది. నా లచ్మి నిన్న ఇవారకు ఒర్రె గడ్డమీన కల్తనన్నది. ఇయ్యాల ఒర్రెగడ్డ మీన పంటానికొచ్చినవా?" అంట ఏడ్సిండు. ఎండకు అట్టినె ఏడుత్తూ సమాధిమీన పండుకొని నిద్దబోయిండు.

"చరింగ నిన్న గివారకు గిదే ఎండ.....!"

ఆకాసంమీన సూర్యుడు శిన్నంగ, శిన్నంగ పొకుతాండు. ఎండ శాన ఏడిగా సంపుతాంది. అడగాలి రయ్యమంట ఈత్తాంది. ●